Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents............ పర్ణశాలలపండుగ శుభాకాంక్షలతో......

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper
Postal Regd. No. H/APM/01/2009-2011
Valid upto 12/2011
Posted on 30th of Every Month
Annual Subscription Rs. 50/-
To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
E.G. Dist. (A.P.) India.

Website : www.aotle-india.org
E-mail : satyamunakaiporatam@gmail.com
Office : Ph : 98493 85038

VOLUME : 13 ELUL - ETHANIM 5770 (SEPTEMBER 2009) PAGES:4 ISSUE 140

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# తండ్రియైన ఎలోహీం అసలు పేరేంటి?

## (2009 ఏప్రిల్–మే 115వసంచిక "భూతలక్రిందులు" పత్రికకు మా సమాధానం)

**త**ండ్రియైన ఎలోహీం అసలు పేరేంటో తెలియక సతమతమవుతున్న సహోదరులు డా॥ప్రొ॥లాజరస్ ప్రసన్నబాబు., M.A, B.L, M.B.Th, PhD గారికి మా సమాధానము పొందుపరచుచున్నాము. సహోదరులు సహృదయంతో మా సద్విమర్శను తీసుకొని సత్యమును అంగీకరించవలసినదిగా కోరుచున్నాము. పత్రిక పేరు **"భూతలక్రిందులు"** ఈ మాట అ॥కార్య 17:6వ వచనమును తీసుకొని పెట్టుకున్నారు. వాస్తవానికి భూలోకమును తలక్రిందులు చేసినవారు అపోస్తలుడైన సౌలు మరియు సీల. వారు 100% యూదులు, ధర్మశాస్త్రమును బాగుగా ఎరిగినవారు, గైకొనినవారు. అపోస్తలుడైన సౌలు సీలతోకలిసి రెండవ మిషనరీ ప్రయాణంలో థెస్సలోనిక ప్రాంతము వచ్చి అక్కడ యూదుల సమాజమందిరములో తన వాడుకచొప్పున బోధించుచున్న సందర్భంలో చాలామంది యషువను మెస్సీయగా అంగీకరించి సౌలు– సీలతో కలుసుకొనుచుండగా, మత్సరపడిన యూదులు అనగా యషువను మెస్సీయగా అంగీకరించని దుష్టులైన యూదులు అల్లరి జనాంగమును వేసుకొని అల్లరి చేయుచూ వారు అనిన మాటే "భూతలక్రిందులు" ఏమిటీ! ఈ భూతలక్రిందులు? యషువను మెస్సీయగా నమ్మని యూదుల సమాజమందిరములలోకి వెళ్ళి యషువయే మెస్సీయ అని బోధించుచూ, విశ్రాంతిదినములలో తర్కించుచూ అనేకమందిని యషువయే మెస్సీయ అని ఒప్పించుట మాత్రమే భూతలక్రిందులు. యషువను మెస్సీయగా బోధించి కలవరపరచుటయే మొదటి శతాబ్దంలోని భూతలక్రిందులు. అ॥కార్యములంతటిలో ఆది అపోస్తలులంతా ఆయన నామమునకు(పేరుకు) యిచ్చినంత ప్రాముఖ్యత మరెక్కడా కనిపించదు. ఆది అపోస్తలులు:–

- యషువ మెస్సీయ నామములో బాప్తీస్మం పొందమన్నారు. అ॥కార్య 2:38
- యషువ మెస్సీయ నామమున ప్రార్థన చేయమన్నారు. అ॥కార్య 2:21
- యషువ మెస్సీయ మెస్సీయ నామమున స్వస్థతలు చేసారు అ॥కార్య 3:6, 4:7.10
- యషువ మెస్సీయ నామమున రక్షణ ప్రకటించారు అ॥కార్య 4:12
- యషువ మెస్సీయ నామమున సూచకక్రియలు, మహాత్కార్యములను చేసారు. అ॥కార్య 4:30

అయితే ఆనాటి అబద్ధబోధకులు ఆదిఅపోస్తలులు బోధించుచున్న యషువ మెస్సీయ నామము నిమిత్తము కలవరపడిపోయి, ఆ నామమును(పేరును) మాట్లాడకూడదని బోధింపకూడదని బెదురుపెట్టారు (అ॥కార్య 4:17,18, 5:40, 9:21, 5:28) నేడు కూడా **"యషువ మెస్సీయ"** నామము అనేసరికి అబద్ధబోధకులైన వీరికి చాలా అభ్యంతరముగానూ, ఇబ్బందిగానూ, కలవరముగానూ ఉన్నది. అందుకే ఈ అబద్ధబోధకులు నామము కాదు భావము అంటున్నారు. కాని బైబిలు భావముకాదు నామము అంటున్నది. ఇప్పుడు విశ్వాసులు వినవలసినది బైబిలు మాటా? లేక లాజరస్ ప్రసన్నబాబు గారి మాటా? మీరే తేల్చుకోండి. (అ॥కార్య 4:19), 5:29) ఆది అపోస్తలులు అధికారుల మాటలకన్నా, అబద్ధబోధకుల మాటలకన్నా పరమతండ్రి మాటలకే ఎక్కువ విలువనిచ్చారు. మీరు ఎవరిమాటలకు విలువ ఇస్తారు? నిజమైన బోధ బోధించినపుడు ప్రజలలోను, అధికారులలోనూ, అబద్ధబోధకులలోనూ కలవరం రేగుతుంది. (అ॥కార్య 9:22,4:2), గలిబిలి పుడుతుంది (అ॥కార్య 16:21) ప్రజలే తిరగబడతారేమో అనే భయం కలుగుతుంది (అ॥కార్య 5:26) అందుకే ఈ దొంగబోధకులు కలవరపడిపోయి, హృదయంలో గలిబిలి చెంది, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం సరిగా యివ్వలేక వంకర వ్యాఖ్యానములు చేయుచూ సత్యమును అసత్యముగానూ, అసత్యమును సత్యముగాను చెప్పడానికి ప్రయత్నిస్తున్నారు. వీరు ఎంతటి సోదె తెలివితేటలు ఉపయోగించినా వాక్యం ముందు తలవంచవలసినదే. పరలోకమందును, భూలోకమందును భూమిక్రింద ఉన్నవారును టోటల్‌గా అందరూ **"యషువ మెస్సీయ"** నామమున వంగవలసినదే అని వాక్యం ఋజువుపరుస్తుంది. చదవండి ఈ వాక్యం ఫిలిప్పీ 2:10,11. యషువ మెస్సీయ అనే ఈ నామము అన్నినామములకన్నా పైనామము. ఆయన నామము ఉచ్ఛరించుటవలన మనకు ఆశీర్వాదము కలుగునని తోరా/ధర్మశాస్త్రము కూడా చెబుతుంది. సంఖ్యా 6:23–26. నామమునకు అంత గొప్ప ప్రాముఖ్యత ఉందని బైబిలు చెప్తుంటే, ఈ సోదెగాళ్ళేంటి నామము కాదు భావము అంటారు? తండ్రి చెప్పే ప్రతీమాటకు వ్యతిరేకంగా మాట్లాడటము సాతాను పని. సాతాను వీళ్ళను ఆవరించి ఆయన నామమును ప్రచురించనియ్యకుండా చేస్తుంది. (అ॥కార్య 4:19, 5:29) అనేకమంది అబద్ధబోధకులు **"యషువ మెస్సీయ నామము"** అనేసరికి బెంబేలెత్తిపోతున్నారు. వాళ్ళ అబద్ధ సంఘాలు చీలిపోతాయని, ప్రజలు వాళ్ళనువదిలేస్తారని, వాళ్ళ ఇన్‌కమ్(ఆదాయం) పడిపోతుందని, వాళ్ళ పేరు ప్రఖ్యాతులు నాశనం అయ్యిపోతున్నవని, వాళ్ళ అహం, గర్వం దెబ్బతింటుందని, తెగ బాధపడిపోతూ విశ్వాసులకు ముసుగులు వేస్తున్నారు. *ఒకడంటాడు: దేవుడికి పేరేంటి అని.* ఇంకొకడంటాడు ..మనం తండ్రిని పేరుపెట్టి పిలుస్తామా అని. సరే, దేవుడికి పేరులేనపుడు లేక ఏ పేరు పెట్టి పిలిచినా దేవుడే వింటాడు అన్నప్పుడు సువార్త చేసి యేసు ప్రభువుని నమ్ముకోండి అని చెప్పడం దేనికి? ఏ బుద్ధిహీనుడు తన తండ్రిని పేరుతో పిలవడు, కాని మీ తండ్రి పేరేమిటి అని గాని, మీరు ఎవరి అబ్బాయి అని గాని అడిగినప్పుడు మనం మన తండ్రి పేరు చెప్పాలిగదా! మరి మన తండ్రి పేరు ఏమిటి? బైబిలునుండే చూద్దాం!

| | |
|---|---|
| ఆదికాండం 1:1 | ఆదియందు ఎలోహీం(దేవుడు) భూమ్యాకాశములను సృజించెను. ఏ ఎలోహీం(దేవుడు)? |
| ఆదికాండం 2:4 | ఎలోహీమైన యావె (దేవుడైన యెహోవ) ఆయనను హెబ్రీలో యావె అని పిలుస్తున్నారు. యావె మన తండ్రి. |
| ఆదికాండం 4:1 | యావె దయవలన నోనొక మనుష్యని సంపాదించుకొన్నాననెను అంతేగాని తండ్రి దయవలన అని అనలేదు. |
| ఆదికాండం 4:16 | అప్పుడు కయీను యావె సన్నిధిలోనుండి బయలుదేరివెళ్ళి....అంతేగాని తండ్రి సన్నిధిలోనుండి అనలేదు. |
| ఆదికాండం 4:26 | అప్పుడు యావె నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది అంతేగాని తండ్రినామమున అనలేదు. |

సృష్టికర్త పేరు యావె అని బైబిలు ఖండితంగా చెప్తుంది. మోషే ఆయనను పేరు అడిగితే, ఆయన ఏమి చెప్పాడో మీకు అర్థంకాలేదా? అయితే చదువుదామా! నిర్గమ 3:15 మరియు ఎలోహీం (దేవుడు) మోషేతో ఇట్లనెను– మీ పితరుల ఎలోహీమైన యావె, అనగా అబ్రహాము ఎలోహీం, ఇస్సాకు ఎలోహీం, యాకోబు ఎలోహీంనైన యావె మీయొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెను. అర్థం అయ్యింది కదా! ఆయన నామము యావె అని. మరి దేనికి మీ రాద్ధాంతం? క్యారెక్టర్, లక్షణం గుణం అంటూ వంకర అర్థాలు చెబుతారు ఎందుకు? ఆయన పేరు చెపుతూ నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థ నామము (నిర్గమ 13:15) అని అంటున్నప్పుడు : ఉన్నది ఉన్నట్లుగా చదివి చెప్పడానికి ఒప్పుకోవడానికి బదులు వంకర వ్యాఖ్యానము చేయుట ఏమిటి?

ఆయన హెబ్రీయుల ఎలోహీం అని బైబిలులో వ్రాయబడి ఉంది(నిర్గమ 3:18, 5:3, 7:16, 9:4,13, 10:3) గనుక ముందుగా యావె అను ఆయన హెబ్రీయుల ఎలోహీం. హెబ్రీ అనేది ఆయన మాట్లాడిన భాష (అ॥కార్య 26:14, 22:2) మీరనుకున్నట్లు హెబ్రీ ఎంగిలి భాష కాదు. అది పరమతండ్రి మన పితరులతో మాట్లాడిన భాష. తోరా చాలావరకు హెబ్రీలోనే వ్రాయబడినది. క్రొత్తనిబంధన పుస్తకాలలో కూడా చాలాచోట్ల హెబ్రీ పదములు మీకు కనిపిస్తాయి. పేరు ఏ భాషలోనూ మారదు. అది లా చదివిన మీకు తెలియకపోవడం చాలా విచారకరం. మీ పేరు లాజరస్ ప్రసన్నబాబు. లాజరస్ అనునది హెబ్రీపేరు ప్రసన్నబాబు తెలుగుపేరు. మీరు పేరుతోనే పిలవబడుచున్నారా? లేక భావంతో పిలవబడుతున్నారా? అయితే మీపేరు యొక్క భావము ఏమిటో కాస్త తెలియపరుస్తారా? బైబిల్లో చాలా హెబ్రీపేర్లకు తెలుగుపేర్లు లేవు. ఉదా: నతానియేల్, ఇమ్మానుయేల్, కద్మీయెల్, రఫాయెల్, రగూయెల్ మొ॥గునవి. కాని చాలామంది ఆ పేర్లు పెట్టుకొని పిలవబడుతున్నారు. యషువ మెస్సీయ శిష్యులలో ఒకరైన తోమా మన ఇండియాకు మొదటిగా సువార్తకు తీసుకొని వచ్చిన మిషనరీ. ఆయన ఉపయోగించిన నామము **"యషువ మెస్సీయ"** ఆయన హెబ్రీయుల మెస్సీయతో ఉండిన శిష్యుడు. ఆయనకు హెబ్రీ భాష కాక మరే భాష రాదు. తోరా/ధర్మశాస్త్రం బాగుగా ఎరిగినవాడు గనుక తండ్రి నామము యావె అని ఆయనకు బాగుగా తెలుసు. విదేశాలనుండి దిగుమతియైన పిచ్చి అనుకుంటే సువార్త విదేశం (యరూషలేము) నుండి మాత్రమే వచ్చింది. (అ॥కార్య 1:4,8, యెషయా 2:3, మత్తయి 23:18, అ॥కార్య 8:1,4, 13:46,47) క్రొత్తనిబంధనలో వ్రాయబడిన పత్రికలన్నీ విదేశీయుల కొరకే వ్రాయబడినవి. మరి మనకు విదేశీయుల ఎలోహీం/దేవుడు ఎందుకు? ఇశ్రాయేలీయుల చరిత్రపుస్తకమైన బైబిలు ఎందుకు? మన దేశంలోనే మనకు ముక్కోటి దేవుళ్ళు, దేవతలు ఉన్నారుగదా?

మారుమనస్సు బోధ, బాప్తీస్మం బోధ, రొట్టె–ద్రాక్షారసం బోధ, యెరూషలేం నుండి కాక ఇండియానుండి దిగుమతి చేసుకున్నారా మీరు? యషువ మెస్సీయ అనే హెబ్రీ నామం మాత్రమే విదేశం నుండి మేము దిగుమతిచేసుకున్నామా? ఏమి పిచ్చి వ్రాతలండీ లాయర్ గారూ! పరిశుద్ధాత్మతో నింపబడిన యావెజనులు, ప్రవక్తలు ఆయన నామమును ఎంతగానో హెచ్చించారు. ఆయన నామం కొరకు ప్రయాసపడ్డారు. మీరేంటి ఆయన నామమునకే ఎగనామం పెట్టాలని చూస్తున్నారు? మీకు అసలు పరిశుద్ధాత్మ ఉందా? మిమ్మల్ని నడిపిస్తుంది ఏ ఆత్మ? యిర్మీయా ప్రవక్తను ఒకసారి చూస్తారా!
– ఆయన పేరు నేనెత్తను, ఆయన నామమునుబట్టి ప్రకటింపను అని నేననుకొంటినా? అది నా హృదయంలో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడినట్లున్నది, నేను ఓర్చి యోర్చి విసిగి యున్నాను చెప్పక మానలేదు. యిర్మీయా 20:9. పరిశుద్ధాత్మపూర్ణుడు, ప్రవక్తయైన యిర్మీయా ఆయన పేరును గూర్చి, నామమునుగూర్చి అంతగా బాధపడుతుంటే, మీరేమిటి దైవజ్ఞానులు ఆత్మజ్ఞానులు, జయశాలులు.....మొ॥గు టైటిల్స్ తగిలించుకొని ప్రజలను మోసము చేయుచూ పరమతండ్రి నామమును దూషించుచున్నారు, వక్రీకరించుచున్నారు? నిజంగా పరిశుద్ధాత్మతో నింపబడిన ఏ దైవజనుడైనా ఆయన పేరును వివరించకుండా ఉండలేదు.

## యషువ మెస్సీయ నామము యొక్క ప్రత్యేకత ఏమిటో క్రింది వాక్యములలో చూడండి

1. తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు **యషువ అను పేరు** పెట్టుదువనెను. మత్తయి 1:21
2. ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు **ఇమ్మానుయేలను పేరు** పెట్టుదురు. మత్తయి 1:22
3. అతడు ఆ కుమారునికి **యషువ అను పేరు** పెట్టెను. మత్తయి 1:25
4. మీరు నా **నామము** నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు. మత్తయి 10:22
5. ఈయన **నామమందు** అన్యజనులు నిరీక్షించెదరు అనునదే. మత్తయి 12:21
6. ఏలయనగా ఇద్దరు ముగ్గురు **నా నామమున ఎక్కడ కూడి యుందురో** అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను. మత్తయి 18:20
7. నా **నామము** నిమిత్తము అన్నదమ్ములనైనను, అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను, తల్లినైనను, పిల్లలనైనను, భూములనైనను, ఇండ్లనైనను విడిచిపెట్టు ప్రతివాడును నూరురెట్లు పొందును. ఇదిగాక నిత్యజీవము స్వతంత్రించుకొనును. మత్తయి 19:29
8. **సర్వాధికారి పేరట** వచ్చువాడు స్తుతింపబడును గాక! మత్తయి 21:9
9. ఇది మొదలుకొని **సర్వాధికారి పేరట వచ్చువాడు** స్తుతింపబడునుగాకని మీరు చెప్పువరకూ నన్ను చూడరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మత్తయి 23:39
10. మీరు **నా నామము నిమిత్తము** సకల జనములచేత ద్వేషింపబడుదురు. మత్తయి 24:9
11. కాబట్టి మీరు వెళ్ళి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు **నామములోనికి** వారికి బాప్తీస్మమిచ్చుచు..... మత్తయి 28:19
12. **నీ నామము** పరిశుద్ధపరచబడును గాక. మత్తయి 6:10
13. ఇట్టి చిన్నబిడ్డలలో ఒకనిని **నా పేరట** చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును. మార్కు 9:3
14. అంతట యోహాను - బోధకుడా ఒకడు **నీ పేరట** దయ్యములను వెళ్ళగొట్టుట చూచితిమి. మార్కు 9:38
15. **నా పేరట** అద్భుతము చేసి నన్ను చులకనగా నిందింపగలవాడెవడునూ లేడు మార్కు 9:39
16. మీరు మెస్సీయవారని **నా పేరట** మీకు గిన్నెడు నీళ్ళు త్రాగనిచ్చువాడు........... మార్కు 9:41
17. **నా నామమున** దయ్యములను వెళ్ళగొట్టుదురు. మార్కు 16:17
18. ఆయన **నామము** పరిశుద్ధము. లూకా 1:49
19. గర్భమందాయన పడకమునుపు యావెదూతచేత పెట్టబడిన **యషువ అను పేరు** వారాయనకు పెట్టిరి. లూకా 2:21

20. సర్వాధికారీ దయ్యములు కూడా **నీ నామము వలన** మాకు లోబడుచున్నవి. లూకా 10:17
21. తంఢ్రీ **నీ నామము** పరిశుద్ధపరచబడును గాక. లూకా 11:2
22. ఇవన్నియు జరుగక మునుపు వారు మిమ్మును బలాత్కారముగా పట్టి **నా నామము నిమిత్తము** మిమ్మును రాజులయొద్దకు లూకా 21:12
23. యెరూషలేము మొదలుకొని సమస్త జనములతో **ఆయన పేరట** మారు మనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది. లూకా 24:47
35. **తన నామమునందు** విశ్వాసముంచినవారికి, ఎలోహీం పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను. యోహాను 1:12
36. అనేకులు ఆయన చేసిన సూచకక్రియలను చూచి **ఆయన నామమందు** విశ్వాసముంచిరి. యోహాను 2:23
37. విశ్వసింపని వాడు ఎలోహీం అద్వితీయకుమారుని **నామమందు** విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను. యోహాను 3:18
38. నేను నా తండ్రి **నామమున** వచ్చియున్నాను. యోహాను 5:43
39. నేను నా తండ్రి **నామమందు** చేయుచున్న క్రియలు నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. యోహాను 10:26
40. తంఢ్రీ **నీ నామము** మహిమపరచుమని చెప్పెను. యోహాను 12:28
41. మీరు **నా నామమున** దేని నడుగుదురో తండ్రి కుమారునియందు మహిమపరచబడుటకై దానిని చేతును. యోహాను 14:13
42. **నా నామమున** మీరు నన్నేమి అడిగినను నేను చేతును. యోహాను 14:14
43. ఆదరణకర్త అనగా తండ్రి **నా నామమున** పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి........ యోహాను 14:26
44. మీరు **నా పేరట** తండ్రిని యేమి అడుగుదురో అది ఆయన మీకు అనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును..... యోహాను 15:16
45. అయితే వారు నన్ను పంపిన వానిని ఎరుగరు గనుక **నా నామము** నిమిత్తము వీటన్నిటినీ మీకు చేయుదురు. యోహాను 15:21
46. మీరు తండ్రిని **నా పేరట** ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. యోహాను 16:23
47. ఇదివరకు మీరేమియు **నా పేరట** అడుగలేదు. మీ సంతోషము పరిపూర్ణమగునట్లు అడుగుడి, మీకు దొరుకును. యోహాను 16:24
48. ఆ దినమందు మీరు **నా పేరట** అడుగుదురు గాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుటలేదు. యోహాను 16:26
49. లోకమునుండి నీవు నాకు అనుగ్రహించిన మనుష్యులకు **నీ నామమును** ప్రత్యక్షపరచితిని. యోహాను 17:6
50. మనము ఏకమైయున్నలాగున వారును ఏకమైయుండునట్లు నీవు నాకు అనుగ్రహించిన **నీ నామమందు** వారిని కాపాడుము యోహాను 17:11
51. నేను వారియొద్ద ఉండగా నీవు నాకు అనుగ్రహించినవారికి **నీ నామమందు** కాపాడితిని యోహాను 17:12
52. వారికి **నీ నామమును** తెలియజేసితిని, ఇంకను తెలియజేసెదనని చెప్పెను. యోహాను 17:26
53. యషువ ఎలోహీం కుమారుడైన మెస్సీయ అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన **నామమందు** జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను యోహాను 20:31
54. అప్పుడు **సర్వాధికారి నామమును బట్టి** ప్రార్థన చేయువారందరును రక్షణ పొందుదురు. అ॥కార్య 2:21
55. నజరేయుడైన యషువ మెస్సీయ **నామమున** నడువుమని.... అ॥కార్య 3:6
56. ఆయన నామమందలి విశ్వాసమూలముగా **ఆయన నామమే** మీరు చూచి యెరిగియున్న వీనిని బలపరచెను అ॥కార్య 3:16
57. మీరు మ్రానువేసినట్టియు మృతులలోనుండి ఎలోహీం లేపినట్టియు నజరేయుడైన యషువ మెస్సీయ **నామముననే** వీడు స్వస్థత పొంది మీ ఎదుట నిలుచుచున్నాడు. అ॥కార్య 4:7,10
58. మరి ఎవనివలనను రక్షణ కలుగదు. **ఈ నామముననే** మనము రక్షణపొందవలెను గాని, ఆకాశముక్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను. అ॥కార్య 4:12
59. రోగులను స్వస్థపరచుటకును, నీ పరిశుద్ధసేవకుడైన యషువ **నామము** ద్వారా సూచకక్రియలను, మహాత్కార్యములను.. అ॥కార్య 4:30
60. **ఆ నామము** కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహాసభనుండి వెళ్ళిపోయి............ అ॥కార్య 5:41
61. అయితే ఫిలిప్పు ఎలోహీం రాజ్యమును గూర్చియు **యషువ మెస్సీయ నామమును** గూర్చియు సువార్త ప్రకటించుచుండగా............ అ॥కార్య 8:12
62. వారు సర్వాధికారియైన **యషువ నామమున** బాప్తీస్మము మాత్రము పొందియుండిరి. అ॥కార్య 8:16
63. ఇక్కడను నీ **నామమునుబట్టి** ప్రార్థన చేయువారందరినీ బంధించుటకు అతడు ప్రధానయాజకులవలన అధికారము పొందియున్నాడని ఉత్తరమిచ్చెను. అ॥కార్య 9:14
64. అన్యజనుల ఎదుటను, రాజుల ఎదుటను, ఇశ్రాయేలీయుల ఎదుటను **నా నామము భరించుటకు** ఇతడు నేనేర్పరచికొనిన సాధనమైయున్నాడు. అ॥కార్య 9:15
65. ఇతడు నా **నామము కొరకు** ఎన్ని శ్రమలు అనుభవింపవలెనో నేనితనికి చూపుదునని అతనితో చెప్పెను అ॥కార్య 9:16
66. యెరూషలేములో ఈ **నామమును బట్టి** ప్రార్థనచేయువారిని నాశనముచేయువాడితడే కదా! అ॥కార్య 9:21
67. అతడు యెరూషలేములో వారితో కూడా వచ్చుచు పోవుచు సర్వాధికారి **నామమునుబట్టి** ధైర్యముగా బోధించుచు... అ॥కార్య 9:28
68. ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన **నామము** మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నారనెను. అ॥కార్య 10:43
69. యషువ మెస్సీయ **నామమందు** వారు బాప్తీస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను అ॥కార్య 10:48
70. అన్యజనులలోనుండి ఎలోహీం తన **నామముకొరకు** ఒకజనమును ఏర్పరచుకొనుటకు వారిని ఎలాగు మొదట కటాక్షించెనో సమెయోను వివరించియున్నాడు అ॥కార్య 15:14
71. **నా నామము** ఎవరికి పెట్టబడెనో, ఆ సమస్తమైన అన్యజనులును సర్వాధికారిని వెదకునట్లు అ॥కార్య 15:16
72. గనుక మనుష్యులను ఏర్పరచి మనసర్వాధికారియైన యషువ మెస్సీయ **పేరు** కొరకు తమ్మును తాము అప్పగించుకొనిన..................... అ॥కార్య 15:25,26
73. నీవు ఈమెను వదిలిపొమ్మని యషువ మెస్సీయ **నామమున** ఆజ్ఞాపించుచున్నానని ఆ దయ్యముతో చెప్పెను. వెంటనే అది ఆమెను వదిలిపోయెను అ॥కార్య 16:18
74. వారు ఆ మాటలు విని సర్వాధికారియైన యషువ **నామమున** బాప్తీస్మము పొందిరి అ॥కార్య 19:5
75. వారికందరికీ భయము కలిగెను గనుక సర్వాధికారియైన యషువ **నామము** ఘనపరచబడెను. అ॥కార్య 19:17
76. నేనైతే సర్వాధికారియైన **యషువ నామము** నిమిత్తము యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమే గాక చనిపోవుటకు సిద్ధముగా ఉన్నానని చెప్పెను. అ॥కార్య 21:13
77. గనుక నీవు తడవుచేయుట ఎందుకు? లేచి ఆయన **నామమునుబట్టి** ప్రార్థన చేసి బాప్తీస్మము పొంది నీ పాపములను కడిగివేసుకొనుమని చెప్పెను. అ॥కార్య 22:16
78. నజరేయుడైన యషువ **నామమునకు** విరోధముగా అనేక కార్యములు చేయవలెనని నేననుకొంటిని అ॥కార్య 26:9
79. పేతురు, మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యషువ మెస్సీయ **నామమున** బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. అ॥కార్య 2:38
80. ఈయన **నామము** నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు విధేయులగునట్లు ఈయన ద్వారా మేము కృపను అపోస్తలత్వము పొందితిమి. రోమా 1:7
81. నేను నీయందు నా బలము చూపుటకును **నా నామము** భూలోకమందంతట ప్రచురమగుటకును, అందు నిమిత్తమే నిన్ను నియమించితిని. రోమా 9:17
82. సర్వాధికారి **నామమునుబట్టి** ప్రార్థించువాడెవడో వాడు రక్షింపబడును రోమా 10:13
83. వ్రాయబడిన ప్రకారము మెస్సీయ **నామమెరుగని** చోట్లను సువార్త ప్రకటింపవలెనని మిక్కిలి ఆశగలవాడనైయుండి అలాగున ప్రకటించితిని. రోమా 15:21
84. ఈ హేతువుచేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతురు; నీ **నామసంకీర్తనము** చేయుదును అని వ్రాయబడియున్నది. రోమా 15:9
85. సర్వాధికారిగా ఉన్న మన సర్వాధికారియైన యషువ మెస్సీయ **నామమున** ప్రతి స్థలములో ప్రార్థించువారికందరికీ శుభమని చెప్పి వ్రాయునది 1కొరింథీ 1:2
86. సహోదరులారా మీరందరూ ఏకభావముతో మాటలాడవలెననియు మీలో కక్షలు లేక ఏకమనస్సుతోను ఏకతాత్పర్యముతోను మీరు సన్నద్ధులై యుండవలెననియు మన సర్వాధికారియైన **యషువ మెస్సీయ పేరట** మిమ్మును వేడుకొనుచున్నాను. 1కొరింథీ 1:10
87. మన సర్వాధికారియైన యషువ మెస్సీయ **నామమున** మీరు నా ఆత్మయు మన సర్వాధికారియైన యషువ మెస్సీయ బలముతో కూడి వచ్చినప్పుడు........ 1కొరింథీ 5:4,5
88. మీలో కొందరు అట్టివారైయుంటిరి కాని, సర్వాధికారియైన యషువ మెస్సీయ **నామమునను** మన ఎలోహీం ఆత్మయందు మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి. 1కొరింథీ 6:11
89. మన సర్వాధికారియైన యషువ మెస్సీయ **పేరట** సమస్తమును గూర్చి తండ్రియైన ఎలోహీంకు ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు............ ఎఫెసీ 5:20
90. అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమిమీద ఉన్న వారిలోగాని, భూమిక్రింద ఉన్నవారిలోగాని ప్రతివాని మోకాలును యషువ మెస్సీయ **నామమున....** ఫిలిప్పీ 2:9,10
91. ఎలోహీం ఆయనను అధికముగా హెచ్చించి **ప్రతినామమునకు** పైనామమును ఆయనకు అనుగ్రహించెను. ఫిలిప్పీ 2:11
92. మీరేమి చేసినను సర్వాధికారియైన యషువద్వారా తండ్రియైన ఎలోహీంకి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును **ఆయనపేరట** చేయుడి. కొలస్స 3:17
93. సహోదరులకందరికిని యీ పత్రిక చదివి వినిపింపవలెనని **సర్వాధికారి పేర** మీకు ఆనబెట్టుచున్నాను. 1థెస్స 5:27
94. అందువలన మన ఎలోహీం యొక్కయు సర్వాధికారియైన యషువ మెస్సీయ యొక్కయు కృపచొప్పున మీయందు మన సర్వాధికారియైన యషువ **నామమును.........** 2థెస్స 1:12
95. సహోదరులారా, మావలన పొందిన బోధన ప్రకారముకాక అక్రమముగా నడుచుకొను ప్రతి సహోదరుని యొద్దనుండి తొలగిపోవలెనని మన సర్వాధికారియైన **యషువ పేరట** మీకు ఆజ్ఞాపించుచున్నాము 2థెస్స 3:6
96. అట్టివారు నెమ్మదిగా పనిచేయుచు సొంతముగా సంపాదించుకొనిన ఆహారము భుజింపవలెనని మన సర్వాధికారియైన **యషువ పేరట** వారికి ఆజ్ఞపూర్వకముగా.... 2థెస్స 3:12
97. ఎలోహీం **నామమును** ఆయన బోధయు దూషింపబడకుండునట్లు దాసత్వమును, కాడి క్రింద ఉన్నవారందరును తమ యజమానులు పూర్ణమైన ఘనతకు..... 1తిమోతి 6:1
98. సర్వాధికారి **నామమును** ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతినుండి తొలగిపోవలెను. 2తిమోతి 2:19,20
99. యావె దూతలకంటె ఎంత శ్రేష్ఠమైన **నామము** పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై ఉన్నత లోకమందు హెబ్రీ 1:4
100. నీ **నామమును** నా సహోదరులకుప్రచురపరతును, సమాజము మధ్య నీ కీర్తిని గానము చేతును అనెను. హెబ్రీ 2:12
101. తన **నామమునుబట్టి** చూపిన ప్రేమను మరచుటకు ఎలోహీం....... హెబ్రీ 6:10
101. కాబట్టి ఆయన ద్వారా మనము ఎలోహీంకి ఎల్లప్పుడును స్తుతియాగము చేయుదము, అనగా ఆయన **నామమును** ఒప్పుకొనుచు.... హెబ్రీ 13:15
103 సర్వాధికారి **నామమున** బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకునుఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. యాకోబు 5:10
104. వారు సర్వాధికారి **నామమున** అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన.... యాకోబు 5:14
105. మెస్సీయ **నామము** నిమిత్తము మీరు నిందపాలైన ఎడల మహిమా స్వరూపియైన ఆత్మ అనగా ఎలోహీం ఆత్మ మీమీద నిలచుచున్నాడు గనుకమీరు ధన్యులు. 1పేతురు 4:14
106. చిన్నపిల్లలారా, ఆయన **నామమునుబట్టి** మీ పాపములు క్షమింపబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను 1యోహాను 2:12
107. ఆయన ఆజ్ఞ ఏదనగా-ఆయన కుమారుడైన యషువ మెస్సీయ **నామమును నమ్మికొని** 1యోహాను 3:23
108. ఎలోహీం కుమారుని **నామమందు** విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను... 1యోహాను 5:13
109. ఆయన **నామము నిమిత్తము** బయలుదేరిరి గనుక ఎలోహీంకి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన ఎడల నీకు యుక్తముగా నుండును 3యోహాను 1:7
110. నీవు సహనము కలిగి **నా నామము నిమిత్తము** భారము భరించి అలయలేదని నేనెరుగుదును ప్రకటన 2:3
111. నీవు **నా నామము** గట్టిగా చేపట్టి నా యందలి విశ్వాసము విసర్జింపలేదని నేనెరుగుదును ప్రకటన 2:13
112. నా వాక్యమును గైకొని **నా నామమును** ఎరుగననలేదు....... ప్రకటన 3:8
113. నా క్రొత్త **పేరును** వాని మీద వ్రాసెదను ప్రకటన 3:12
114. నీ **నామమునకు** భయపడువారికిని తగిన ఫలమునిచ్చుటకును గొప్పవారేమి, కొద్దివారేమి...... ప్రకటన 11:18
115. గనుక ఎలోహీంను దూషించుటకును, ఆయన **నామమును** ఆయన గుడారమును పరలోకనివాసులను........ ప్రకటన 13:6
116. ఆయన **నామమును** ఆయన **తండ్రినామమును** నొసళ్ళయందు లిఖింపబడియున్న నూట నలువది నాలుగువేలమంది ఆయనతో కూడ ఉండిరి. ప్రకటన 14:1
117. నీ **నామమును** మహిమ పరచనివాడెవడు ప్రకటన 15:4
118. దాని మీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడు, సత్యవంతుడు అను**నామము** గలవాడు. ప్రకటన 19:11
119. వ్రాయబడిన యొక **నామము** ఆయనకు కలదు, అది ఆయనకే గాని మరి ఎవనికిని తెలియదు ప్రకటన 19:12
120. మరియు ఎలోహీం వాక్యము అను **నామము** ఆయనకు పెట్టబడియున్నది. ప్రకటన 19:13
121. రాజులకు రాజును ప్రభువులకు సర్వాధికారి అను నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను వ్రాయబడియున్నది ప్రకటన 19:16
122. ఆయన నామము వారి నొసళ్ళయందుండును. ప్రకటన 22:4

**యషువ మెస్సీయ కాడా -6 సీరియల్**
వచ్చే సంచికలో చదవండి.

# యావెను నేనే మరి ఏ ఎలోహీం లేడు (యెషయా 45:22)

ఈ సృష్టిని గురించి, సృష్టికర్తనుగురించి మానవులలో రెండురకాలైన అభిప్రాయాలు ఉన్నాయి. చాలామంది మానవులు ఒక అదృశ్యశక్తి ఈ సృష్టి అంతటికి కారకుడు అని విశ్వసిస్తున్నారు. ఆయనే ఎలోహీం (దేవుడు) అని కొలుస్తున్నారు. కొంతమంది మాత్రం అంతరిక్షంలో గొప్ప ప్రేలుడు **(Big Bang)** జరిగినప్పుడు అందులో ఒక ముక్క భూమిగా ఏర్పడింది అని అంటున్నారు. ఈ భూమిమీద ఎన్నో మార్పులు జరిగి జీవం ఏర్పడింది అని నమ్ముతున్నారు. మనం నివసిస్తున్న భూమి గుండ్రంగా ఉందని అనేక ప్రయోగాల ద్వారా ఋజువయ్యింది. మనం అంతరిక్షంలోనికి ప్రయోగించిన ఉపగ్రహాలు తీసిన ఫోటోలు కూడా భూమి గుండ్రంగా ఉందని సాక్ష్యమిస్తున్నాయి. ఏదైనా ప్రేలుడుకు గురైన వస్తువు ఒక క్రమమైన ఆకారం లేకుండా పోతుంది. అంతరిక్షంలో జరిగిన ప్రేలుడు వల్ల ఇంత గుండ్రంగా భూమి ఏర్పడినదనే వాదన అర్థరహితమైనది. అసలు అంతరిక్షం ఎలా ఏర్పడింది అనే విషయంలోను, ఆకాశంలోను భూమిమీద ఉన్న వాటి విషయంలోను వీరికి స్పష్టత లేదు. ఇవన్నీ ఎలా ఏర్పడ్డాయి అని అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారు. డార్విన్ అనే శాస్త్రవేత్త 'మనిషి కోతి నుండి వచ్చాడు' అని చెప్పాడు. మరి కోతి ఎవర్నుంచి వచ్చింది? ఏనుగు ఎక్కడనుండి వచ్చింది? సింహం, పులి, కుందేలు మొ॥గు జంతువులు, పక్షులు, చేపలు ఇవన్నీ ఎక్కడనుండి వచ్చాయి అని అడిగితే సమాధానం లేదు. ఈ తలాతోక లేని సిద్ధాంతాన్ని చాలామంది నమ్మరు కూడా. ప్రత్యుత్పత్తి సిద్ధాంతం ప్రకారం ప్రతి జీవి తన పోలికలో ఉన్నదానినే తిరిగి పుట్టిస్తుంది. ఈ సిద్ధాంతం ప్రకారం మానవులనుండి మానవులే పుడుతున్నారు, కోతులనుండి కోతులే పుడుతున్నాయి. పశుపక్ష్యాదులు, నేలమీదప్రాకు పురుగులనుండి ఈ భూమిమీద అతిపెద్దజీవి అయిన తిమింగలాలవరకు ప్రతీజీవి తమను పోలిన జీవులనే పుట్టిస్తున్నాయి. ఈ సృష్టి నిర్మాణం ఏవిధంగా జరిగిందనే విషయం పరిశుద్ధ గ్రంథంలో చాలా స్పష్టంగా పేర్కొనబడినది. ఆదియందు ఎలోహీం భూమ్యాకాశములను సృజించాడు. ప్రస్తుతం మనం చూస్తున్న జలరాసులను, జీవరాసులను, ఆకాశంలోని సూర్యచంద్రులను, నక్షత్రాలను తన వాక్కుద్వారా ఆరు దినములలో సృజించాడు. అయితే ఎలోహీం లేడని కొంతమంది వాదిస్తారు. ఉంటే తమకు కనబడమంటారు. సమస్త జీవరాసులకు గాలి అత్యవసరం. మరి గాలి కనబడదు కదా! మరి గాలి ఉందని ఎలా నమ్ముతున్నారు? అదే విధంగా సమస్తాన్ని నిర్మించిన ఎలోహీం ఆత్మస్వరూపి. ఆయన కంటికి కనబడడు. ఎలోహీం తనకు తానుగా ఉన్నవాడు. ఆయన కనబడాలి అని ఆజ్ఞాపిస్తే శిరసావహించడానికి ఎలోహీం మానవుని చేత నిర్మింపబడలేదు. ఎలోహీం గురించిన జ్ఞానం, ఈ సృష్టినిర్మాణం గురించి ఆత్మపూర్ణులైన కొందరు భక్తులకు తెలిసేయున్నది. వారి ద్వారా ఎలోహీం ఎన్నో సంగతులను మనకు తెలియజేసాడు.

**యావె వాక్కు చేత ఆకాశములు కల్గెను.ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహం కలిగెను.** (కీర్తనలు 33:6) అని భక్తుడైన దావీదు సెలవిచ్చుచున్నాడు. ఆదిలో ఎలోహీం ఏ విధంగా జరుగమని సెలవిచ్చాడో అదే విధంగా జరిగింది. ఇప్పుడు మనం చూస్తున్న ఈ సృష్టిఅంతా ఎలోహీం వాక్కుచేత సృష్టింపబడి, ఆయన యొక్క ఉనికిని తెలియజేస్తున్నాయి. మొదట అగాధజలముల మీద చీకటి కమ్మియున్నది. ఎలోహీం వెలుగును సృజించాడు. వెలుగును, చీకటిని వేరుపరచాడు. వెలుగుకు పగలు, చీకటికి రాత్రి అని పేర్లు పెట్టాడు. నేటికి అదేవిధంగా రాత్రింబగళ్ళు వస్తూనే ఉన్నాయి. ఆ తర్వాత రెండవరోజు ఆకాశాన్ని ఏర్పాటు చేసాడు. మూడవ రోజు సముద్రాలను, భూమిని ఏర్పాటు చేసాడు. నేటికీ చాలామందికి ఒక సందేహం వస్తుంది. అది చెట్టుముందా? విత్తనం ముందా? దీనికి సమాధానం చెట్టేముందు. ఎలోహీం నేడు మనం చూస్తున్న గడ్డిని, విత్తనములతో కూడిన చెట్లను, వివిధ ఫలవృక్షములను భూమి మీద మొలిపించాడు. అప్పటినుండి తమ తమ జాతి ప్రకారం చెట్లు నుండి విత్తనముల ద్వారా తిరిగి అదే జాతి చెట్లు వస్తున్నాయి. ఆ ప్రకారమే నేటికీ మామిడి టెంక భూమిలో పాతితే మామిడి చెట్టు వస్తుంది. కొబ్బరికాయను పాతితే కొబ్బరిచెట్లు వస్తున్నాయి. ఇదంతా ఎలోహీం యొక్క ఉనికికి, జ్ఞానానికి గొప్ప సాక్ష్యం. నాల్గవ దినము ఎలోహీం సూర్య చంద్ర నక్షత్రాలను చేశాడు. భూమికి వెలుగునిచ్చుటకు పగలు సూర్యుడిని, రాత్రి వెలుగిచ్చుటకు చంద్రుని, నక్షత్రాలను చేశాడు. నేడు మనం చూస్తున్న సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు తామును చేసిన ఎలోహీం గూర్చి సాక్ష్యమిస్తున్నాయి. అదేవిధంగా నీటిలో పెరిగే చిన్న చిన్న చేపలు నుండి మహాసముద్రాలలో సంచరించే తిమింగలాల వరకు వాటి వాటి జాతి ప్రకారము మత్స్యములను ఎలోహీం సృజించాడు. ఆకాశంలో ఎగిరే చిన్న, పెద్ద పక్షులను ఎలోహీం సృజించాడు. వీటిని అయిదవ దినమున సృజించాడు. ఆరవ దినమున ప్రాకే చిన్న చిన్న పురుగులనుండి నేలమీద సంచరించే జంతువులలో పెద్దవైన ఏనుగుల వరకు ఆయా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆవులు, గేదెలు వంటి పశువులను ఎలోహీం సృజించాడు. ఆ తర్వాత నేలమట్టితో తన స్వరూపమందు ఎలోహీం నరుని సృజించాడు. స్త్రీని గాను పురుషుని గాను వారిని సృజించాడు. ఆ నరులను ఎలోహీం ఆశీర్వదించాడు. వారికి భూమిని, భూమిమీద ఉన్న సమస్త జీవరాసులను, జలములోని మత్స్యములను లోబరిచాడు. వారికి ఆహారంగా అనుగ్రహించాడు. నేటికి ఎలోహీం యొక్క ఆశీర్వాద ఫలితంగా ఈ భూమిమీద ఉన్న జంతువులను, పక్షులను, నీటిలో ఉన్న చేపలను చెట్లను, వాటి ఫలములను మానవులు తమకు స్వాధీనం చేసుకొని వాటిని ఏలుచున్నారు. ఈ విధంగా ప్రతీ వస్తువు ఎలోహీం చేత సృజింపబడినదే. ఎలోహీం చేత సృష్టింపబడి ఆయన చేసిన భూమిమీద నివసిస్తూ ఆయన చేసిన ఫలములను తింటూ జంతువులును, పక్షులను తమకిష్టం వచ్చినట్లు చేసుకుంటూ ఎలోహీం సృజించిన గాలిని పీలుస్తూ నీటిని త్రాగుతూ ఎలోహీం లేడని వాదించడం ఎంత మూర్ఖత్వం!!

ఈ విధంగా సమస్తాన్ని సృష్టించిన ఎలోహీం అద్వితీయుడు. ఆయన తప్ప వేరొక సృష్టికర్త ఎవరూ లేరు. కాబట్టి సర్వసృష్టి అంతయూ ఆయనకు లోబడి ఉండాలి. ప్రతీ ఒక్క మానవుడు ఎలోహీంనే పూజించాలి. ఆయనకే సాగిలపడాలి. ఆయననే ఆరాధించాలి. ఈ సృష్టికర్త తన నామము **"యావె"** అని తన సేవకుడైన మోషేకు తెలియజేసెను. హెబ్రీ భాషలోని ఆయన నామము యొక్క తెలుగు అర్థం **"నేను ఉన్నవాడను"**. యావె తనకు తానుగా ఉన్నవాడు. ఆయన పురాతన కాలమునుండి శాశ్వతకాలమువరకు ప్రత్యక్షమగుచున్నాడు (మీకా 5:2) **ఎలోహీం సంవత్సరముల సంఖ్య మితిలేనిది** (యోబు 36:26). మొదటివాడును, కడపటివాడును, ఆదియును, అంతమును యావెయే ప్రకటన 22:13 **నాకు ముందుగా ఏ ఎలోహీంను నిర్మింపబడలేదు నా తరువాత ఏ ఎలోహీంను ఉండడు. నేను నేనే యావెను. నేను తప్ప వేరొక రక్షకుడు లేడు.** (యెషయా 43:10) అని ప్రవక్తయైన యెషయా ద్వారా యావె సెలవిచ్చుచున్నాడు. అటువంటి సర్వశక్తిమంతుడును, అద్వితీయుడునగు యావె, లోకనివాసులందరూ తననుతప్ప ఎవరినీ పూజింపకూడదని ఆకాశమందుగాని భూమియందుగాని భూమిక్రిందయుండు నీళ్ళయందేగాని ఏ రూపంనైననూ, విగ్రహమునైననూ చేసుకోకూడదని వాటికి సాగిలపడకూడదని, వాటిని పూజింపకూడదని సమస్త మానవాళికి మోషే ద్వారా చాలా ఖండితంగా ఆజ్ఞాపించాడు. సృష్టికర్తయైన యావె ఆత్మరూపి. ఎవరునూ, ఎన్నడునూ ఆయన స్వరూపమును చూడలేదు. కాబట్టి మనం ఏదో రూపం చేసుకొని ఆ రూపం సృష్టికర్తదే అని భావించి దానిని పూజించడం మహాపాపం. యావె సేవకుడైన మోషే తన ప్రజలైన ఇశ్రాయేలీయులను ఈ విధంగా హెచ్చరించాడు. **హెూరేబులో యావె అగ్నిజ్వాలల మధ్య నుండి మీతో మాట్లాడిన దినమున మీరు ఏ స్వరూపమును చూడలేదు. కావున మీరు చెడిపోయి భూమిమీదనున్న యే జంతువు ప్రతిమనైనను నేలమీద ప్రాకు ఏ పురుగుప్రతిమనైననూ భూమిక్రిందనున్న నీళ్ళయందలి యే చేప ప్రతిమనైననూ ఆడు ప్రతిమనుగాని మగ ప్రతిమనుగాని యే స్వరూపము కలిగిన విగ్రహమును మీ కొరకు చేసికొనకుండునట్లును ఆకాశము వైపు కన్నులెత్తి సూర్యచంద్ర నక్షత్రములైన ఆకాశసైన్యమును చూచి మరలుకొల్పబడి, నీ ఎలోహీం అయిన యావె సర్వాకాశము క్రిందనున్న సమస్త ప్రజలకొరకు పంచిపెట్టిన వాటికి నమస్కరించి వాటిని పూజింపకుండునట్లు మీరు బహు జాగ్రత్తపడుడి** (ద్వితీ 4:15-20). అయినా ఇశ్రాయేలీయులు అనేక సందర్భాలలో యావెను విడిచిపెట్టి విగ్రహాలకు పూజించడం జరిగింది. ఐగుప్తు అనే యినుపకొలిమినుండి తన ప్రజలైన ఇశ్రాయేలీయులను రక్షించి అనేకమైన మహాత్కార్యాలు, అద్భుతాలు చేసి వారిని ఐగుప్తులో నుండి వెలుపలికి తీసుకొనివచ్చిన యావెను వారు మరచిపోయారు. వారొక దూడను చేసుకొని వినలేని, మాట్లాడలేని, కదల్లేని, మెదల్లేని ఆ విగ్రహంతో వారు – ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తు దేశములోనుండి నిన్ను రప్పించిన నీ ఎలోహీం ఇదే అనిరి. ఆ విగ్రహానికి మొక్కారు, బలులు అర్పించారు. అది మొదలుకొని అనేక మారులు వారు విగ్రహారాధన చేసారు. వీరి విగ్రహారాధన గురించిన కొన్ని సందర్భాలను మాత్రమే ఇక్కడ పేర్కొనబడడం జరిగింది.

1)షిత్తీములో ఇశ్రాయేలీయులు మోయాబురాండ్రతో వ్యభిచారము చేసి, మోయాబు స్త్రీలు తమ దేవతల బలులకు పిలువగా ఇశ్రాయేలీయులు వారి దేవతలకు నమస్కరించిరి. (సంఖ్యా 25:1,2)

2) ఎలోహీం అయిన యావె అనుగ్రహించిన జ్ఞాన, వివేకముల వల్ల విశ్వవిఖ్యాతి పొందిన రాజైన సొలొమోను పరస్త్రీలైన తన భార్యల నిమిత్తము తన ఐశ్వర్యానికి ఘనతకు కారణమైన యావెను విడిచిపెట్టి హేయమైన ఇతరదేవతలకు బలులు అర్పించి వాటికి ధూపం వేశాడు (సంఖ్యా 11:7,8)

3)నెబాతుకుమారుడైన యరోబాము రెండు బంగారు దూడలను చేయించి వాటిని బేతేలు, దానులో నిలిపి తన ప్రజలైన ఇశ్రాయేలీయులతో "ఇశ్రాయేలీయులారా, ఐగుప్తు దేశమునుండి మిమ్మును రప్పించిన మీ ఎలోహీం ఇవే" అని చెప్పి జనులు ఆ విగ్రహాలను పూజించునట్లు చేసెను. అంతేగాక తాను చేయించిన విగ్రహాల తరుపున యాజకత్వం చేయడానికి యాజకులను కూడ నియమించాడు. (1రాజులు 12:27,33)

4)యావె మందిరంలో ఉత్తరద్వారము దగ్గర స్త్రీలు కూర్చుండి తమ్మూజు దేవత కోసం ఏడ్వడం, పురుషులు తూర్పు దిక్కునకుతిరిగి సూర్యునికి నమస్కారం చేయడం వంటి కార్యాలను యావె ప్రవక్తయైన యెహెజ్కేలు చూసాడు. ఈ విధంగా పలుమార్లు ఇశ్రాయేలీయులు తమ రక్షకుడైన యావెను విడిచిపెట్టి విగ్రహారాధన చేశారు. ఆయన పేరుపెట్టబడిన మందిరంలో విగ్రహారాధన చేశారు. మోషే ద్వారా వారికి అనుగ్రహించబడిన ధర్మశాస్త్రాన్ని త్రోసివేసారు. దీనితో ఎలోహీం వారిని అన్యులచేతికి అప్పగించాడు. వారి శత్రువులు వారిని ఎన్నో రకాలుగా బాధించారు. ఆయన పేరుపెట్టబడిన పరిశుద్ధపట్టణం శత్రువులవశమైంది. యావె స్వకీయ సంపాద్యమైన ఇశ్రాయేలీయులు ప్రపంచం నలుమూలలకు చెదరగొట్టబడ్డారు. ఆయన పేరు పెట్టబడిన మందిరము నేలమట్టమయ్యింది. నేడు ఇశ్రాయేలుదేశములో గల ఏడ్పులగోడ నాటి వారి విగ్రహారాధనకు నిలువెత్తు సాక్ష్యంగా నిలబడి ఉంది. ఎంతో వైభవోపేతమైన మందిరం స్థానంలో విగ్రహారాధనకు సంబంధించిన కట్టడం ఉంది. ఇంతటి దౌర్భాగ్యానికి కారణం వారు తమ పితరుల ఎలోహీంయైన యావెను విడచి అన్యుల దేవతలను పూజించుటయే. ఇదే విషయాన్ని ప్రవక్త యిర్మియా ప్రవచించాడు. – **మన ఎలోహీంయైన యావె దేనినిబట్టి ఇవన్నియు మాకు చేసెనని వారడుగగా నీవు వారితో ఈలాగనుము– "మీరు నన్ను విసర్జించి మీ స్వదేశములో అన్యదేవతలను కొలచినందుకు మీది కాని దేశములో మీరు అన్యులను కొలిచెదరు అని యావె సెలవిచ్చుచున్నాడు."** యిర్మీయా 5:19

ఇక అన్యజనుల విగ్రహారాధన విషయం చూచినట్లయితే బహు ఘోరమైన విగ్రహారాధన ఈ లోకంలో జరుగుతున్నది. పైన ఆకాశమందుగాని, క్రింది భూమియందుగాని, భూమిక్రింద ఉండు నీళ్ళయందుగాని దేని రూపమును చేసికొనకూడదు, వాటికి సాగిలపడకూడదు, వాటిని పూజింపకూడదని సృష్టికర్తయైన ఎలోహీం ఆజ్ఞాపిస్తే, ఈ సృష్టిలో ఉన్న మానవ, జంతు, పక్షి సంబంధరూపంలో విగ్రహాలను లోహాలతో గాని, కొయ్యతోగాని, మట్టితోగాని చేసుకొని వాటిని పూజిస్తున్నారు. వాటిని ఆరాధిస్తున్నారు. సూర్యున్ని, చంద్రున్ని, అగ్నిని, వర్షాన్ని (వరుణుడు), నక్షత్రాలను ఇలా అన్నింటిని కొలుస్తున్నారు. నిజానికి వీటన్నింటిని సృజించినవాడు ఎలోహీం అయిన యావె. ఆయనను పూజించడం మానివేసి ఆయన చేసిన వాటిని పూజిస్తున్నారు. జనులు పూజించే ఈ విగ్రహాలు మనుష్యులచేతనే చేయబడ్డాయి. పరిశుద్ధ గ్రంథంలో కూడా ఈ విషయం స్పష్టంగా పేర్కొనబడింది. **విగ్రహమును నిర్మించువారందరూ మాయవంటివారు వారికిష్టమైన విగ్రహములు నిష్ప్రయోజనములు......ఎందుకును పనికిరాని విగ్రహమును పోతపోసి దానినొక సృష్టికర్తగా నిరూపించువాడెవడు?........కమ్మరి గొడ్డలి పదును చేయుచు నిప్పులతో పనిచేయును. సుత్తెతో దానిని రూపించుచు తన బాహుబలము చేత దాని చేయును........వడ్లవాడు నూలు వేసి చీర్ణముతో గీత గీసి చిత్రికలతో దాని చక్కచేయును కర్కాటకములతో గురుతు పెట్టి దాని రూపించును. మందిరములో దాని స్థాపింపవలెనని నరరూపంగలదానిగాను నరసౌందర్యముగల దానిగాను చేయును.......దానిలో మిగిలిన భాగముతో తనకు దేవతగానున్న విగ్రహమును చేయించుకొనును దానియెదుట సాగిలపడుచు నమస్కారము చేయుచు– నీవే నా ఎలోహీం నన్ను రక్షింపుమని ప్రార్థించును. వారు వివేచింపరు, గ్రహింపరు. ఎవడును ఆలోచనచేయడు...........మిగిలిన దానిని తీసికొని దానితో హేయమైన దానిని చేయుదునా? చెట్టు మొద్దుకు సాష్టాంగపడుదునా? అని యెవడును ఆలోచించడు.** యెషయా 44:9-19 **మేము సమానులమని నన్ను ఎవనికి సాటిచేయుదురు? మేము సమానులమని యెవని నాకు పోటీగా చేయుదురు? దానికి సాగిలపడి నమస్కారము చేయుటకై సంచినుండి బంగారము మెండుగా పోయువారును వెండి తూచువారును దాని దేవతగా నిరూపించవలెనని కంసాలిని కూలికి పిలుతురు. వారు భుజముమీద దాని నెక్కించుకొందురు. దాని మోసికొనిపోయి తగిన చోట నిలువబెట్టుదురు. ఆచోట విడువకుండ అది అక్కడనే నిలుచును. ఒకడు దానికి మొఱ్ఱపెట్టినను ఉత్తరము చెప్పదు. వాని శ్రమపోగొట్టి యెవనిని రక్షింపదు** (యెషయా 46:5-7) ఇటువంటి కదల్లేని మెదల్లేని ఉలకాపలకని విగ్రహాలకు గుళ్ళు గోపురాలు కట్టిస్తున్నారు. ఎంతో విలువైన వజ్రాలు, బంగారం, వెండితో ఆభరణాలు చేయించి వాటికి ధరింపజేస్తున్నారు. వాటికి ఉత్సవాలు, సంబరాలు చేస్తున్నారు. మానవులు తమ చేతులతో నిర్మించుకున్న విగ్రహాలకు తామే మ్రొక్కుతున్నారు. వాటికి పుట్టినరోజులు, పెళ్ళిళ్ళు కూడా చేస్తున్నారు. జంతు సంబంధమైన వాటిని, చెట్టూ, పుట్టా ఇలా వేటినిబడితే వాటిని ఆరాధిస్తున్నారు. పాము పుట్ట కనబడితే చాలు పాలుపోసి శ్రద్ధగా పూజిస్తారు. అదే పాముని కొట్టి చంపేస్తారు. ఈ విచిత్రమైన వైఖరి ఏమిటో అర్థంకాదు. చిత్రమైన, విచిత్రమైన కాల్పనిక పాత్రలు వాటికి లేని పోని మహిమలు ఆపాదించి అనేక గ్రంథాలు రచించబడ్డాయి. వాటిని పరమ పవిత్రంగా భావిస్తున్నారు. కొంత మంది తెలివైన వ్యక్తులు తమ జ్ఞానాన్ని ఉపయోగించి పలికేమాటలు, చేసే జిమ్మిక్కులవల్ల ఎంతో మంది అమాయకులు వారిని చాలా భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. ఇలా ఎంతోమంది బాబాలు, స్వాములు తయారయ్యారు. ప్రజల ఆస్తులను దోచుకుతింటున్నారు. అన్ని మత గ్రంథాలు "సృష్టికర్త ఒక్కడేనని ఆయన నిరాకారుడని" చెబుతున్న ప్రజలు కోట్లకొలది విగ్రహాలను పూజించడం హేయమైన చర్య. సృష్టికర్తను వదలి సృష్టిని పూజిస్తున్నారు. ఈ జనులు పూజించే దేవతలుగాని దేవుళ్ళుగాని ఎటువంటి శక్తి, మహిమలు కలిగినవారు కారు. అవి కేవలం కల్పితమైనవి, అవి వట్టి మట్టిబొమ్మలే. ఒకసారి విగ్రహారాధికులైన ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులపై యుద్ధానికి దిగి వారిని ఓడించి ఇశ్రాయేలీయులు ఆరాధించే ఎలోహీమైన యావె మందసాన్ని తీసుకొని వారి దేవతయైన దాగోను గుడిలో ఉంచారు. అయితే దాగోను విగ్రహం యొక్క తల మొండెము వాని కాళ్ళుచేతులు యావెయొక్క మందసం దగ్గర పడిఉన్నాయి. దాంతో ఫిలిష్తీయులు బుద్ధి తెచ్చుకొని మరలా యావె మందసాన్ని ఇశ్రాయేలీయులకు అప్పగించారు. ఈ విగ్రహాలేవీ ఆయన ముందర నిలబడలేవు. వాటికి ఎటువంటి శక్తి లేదు. వాటిని ఎంతోగొప్ప అర్థాన్నిచ్చే పదాలతో వాటికి స్తోత్రంచేసి పూజించినా వాటికి వినబడదు. మనం ఎంతగా పిలిచినా అవి పలుకవు. ఒకసారి ఇశ్రాయేలీయులు యావెను విడిచి బయలు దేవతను పూజించినప్పుడు ప్రవక్తయైన ఏలియా – యావె, బయలులో ఎవరు నిజమైనవారో తేల్చుకుందాము రమ్మని 400మంది బయలు ప్రవక్తలను ఛాలెంజి చేసినప్పుడు, ఆ నాలుగు వందలమంది బయలు పూజారులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎన్ని కేకలు వేసినా, ఏడ్చి మొత్తుకున్నా చివరకు కత్తులతో తమ శరీరాలను కోసుకున్నా బయలు ఉలకలేదు, పలకలేదు. అసలంటూ ఉంటే కదా వాడు పలకడానికి! అదే సమయంలో ఏలియా చేసిన ప్రార్థన విని ఎలోహీం యావె ఆకాశం నుండి అగ్నిని కురిపించి నీళ్ళతో తడిసిన ఎద్దుమాంసాన్ని క్షణాల్లో దహించివేశాడు. అప్పుడు గాని ఆయన ప్రజలైన ఇశ్రాయేలీయుల కళ్ళు తెరచుకోలేదు. ఆ తర్వాత వారు యావె మాత్రమే ఎలోహీం అని స్తుతించారు. ఆ నాలుగువందల మంది బయలు ప్రవక్తలను పట్టుకొని చంపేశారు. జీవంగల యావెను వదలి జీవంలేని విగ్రహాలను పూజించే వారందరికీ చివరకు ఇదే గతి పడుతుంది. ఇది చరిత్ర చెబుతున్న కఠోరసత్యం!! కొంతమంది సృష్టించడానికి ఒకరు, స్థితిగతులకు ఒకరు, నాశనం చేయడానికి మరొకరు అని నమ్ముతున్నారు. కాని సృష్టి, స్థితి లయకారుడు ఒక్కడే. ఆయనే ఎలోహీమైన యావె అని పరిశుద్ధ గ్రంథం తెలియజేస్తుంది. **యావెయే ఎలోహీం అని తెలుసుకొనుడి. ఆయనే మనలను పుట్టించెను మనము ఆయన వారము మనము ఆయన ప్రజలము** (కీర్తనలు 100:3) **భూమిమీద కృపచూపుచు నీతిన్యాయములు జరిగించుచున్న యావెను నేనే అని యావె సెలవిచ్చుచున్నాడు.** (యిర్మియా 9:23,24) అదే విధంగా **నరులు చేసిన పాపములనుబట్టి ఏమియు విడువకుండభూమిమీద ఉన్న సమస్తమును నాశనము చేస్తా**నని ప్రవక్త జెఫన్యా ద్వారా యావె హెచ్చరించుచున్నాడు. (జెఫన్యా 1:2,3,4)

ఇక విగ్రహారాధననుండి బయటకు వచ్చామని చెప్పుకొనుచూ, పరిశుద్ధ గ్రంథం చేతబట్టుకొన్న క్రైస్తవులు విగ్రహారాధన విషయంలో అన్యులకు ఏమీ తీసిపోకుండా బహుగా విగ్రహారాధన చేయుచున్నారు. ఎలోహీం యైన యావె ఆత్మరూపి కాబట్టి ఏ రూపాన్ని చేసుకొనకూడదని, వాటిని పూజింపకూడదని స్పష్టమైన ఆజ్ఞ ఉన్నప్పటికీ ఎవరో ఒక చిత్రకారుడు చిత్రించిన రూపాన్ని పట్టుకొని మమ్ములను రక్షించిన మెస్సీయ ఈయనే అని ఆ రూపాన్ని భక్తిభావంతో చూడడం ఆ చిత్రపటాన్ని చర్చిలలోనూ, గృహాలలోనూ ఎక్కడపడితే అక్కడ పెట్టుకోవడం విగ్రహారాధన క్రిందకే వస్తుంది. యషువ మెస్సీయ జీవించిన కాలంలో ఎటువంటి కెమెరాలులేవు. మెస్సీయ రూపం ఆ కాలంలో జీవించిన కొద్దిమంది మనుష్యులకే తప్ప ఎవరికీ తెలియదు. అటువంటిది ఏదో రూపాన్ని పట్టుకొని మమ్ములను రక్షించినవాడవు నీవే అని ఆ రూపాన్ని పూజించడం గతంలో ఇశ్రాయేలీయులు బంగారు దూడను చేసుకొని "మమ్మల్ని ఐగుప్తు నుండి బయటకు తీసుకొని వచ్చినవాడవు నీవే" అని ఆ దూడను పూజించినట్లే ఉంది కదూ! అదే విధంగా మెస్సీయ తల్లియైన మరియను ఒక దేవతగా ఆరాధిస్తున్నారు. ఇది చాలా నీచాతినీచమైన కార్యము. మెస్సీయకు జన్మనిచ్చిన తరువాత మరియ యోసేపు ద్వారా ఇంకా సంతానాన్ని కన్నట్టు మనం పరిశుద్ధగ్రంథంలో చూడగలము. ఆ తర్వాత లోకస్తులందరివలె ఆమె మరణించింది. అటువంటి మరియను ఇంకా కన్యమరియగా, ఆరోగ్యమాత, సంతోషిమాత అంటూ పూజించడం అర్థంలేని పని. మెస్సీయ కాలంలో

గాని ఆ తరువాత అపోస్తలులకాలములోగాని ఎటువంటి ప్రాధాన్యతలేని ఆమెను మహిమలు గలదానిగా లేనిపోని కల్పితాలు పుట్టించి ఆ విధంగా ఆరాధించడం విగ్రహారాధన కాదా! మరియ విగ్రహానికి సాగిలపడడం, పూజచేయడం తమకోర్కెలు తీర్చాలని వేడుకోవడం, మరియకు మొక్కుకోవడం, తమకు మేలుచేయాలని మరియ విగ్రహాన్ని వేడుకోవడం ఇదంతా మూర్ఖత్వం. పరిశుద్ధ గ్రంథంలోయషువ మెస్సీయ, ఆయన అపోస్తలులు అద్భుతాలు చేసినట్లు ఎన్నో లేఖనాధారాలు ఉన్నాయి. కాని మరియ ఎటువంటి అద్భుతాలు చేయడం కాని, ఎవరి రోగాలు పోగొట్టినట్టు కాని ఎటువంటి లేఖనాధారాలు లేవు. బతికి ఉన్నప్పుడు ఏమీ చేయని మరియ మరణించి మట్టిలో కలిసిపోయిన తర్వాత ఇప్పుడు ఎలా అద్భుతాలు చేస్తుంది? ఎలా రోగాలు పోగొట్టి స్వస్థత నిస్తుంది? మేలు ఎలా చేస్తుంది? అని ఆలోచించకుండా మరియను పూజించడం హేయమైన కార్యం. అతి సాధారణమైన స్త్రీని దేవత గాను, ఆమె చేతిలో సర్వలోకరక్షకుడైన యషువ మెస్సీయను బాలునిగా చిత్రీకరించడం ఘోరాతిఘోరం. క్రైస్తవసోదరులు చేసే ఇంకొక పాపకార్యం ఏమిటంటే సిలువను పూజించడం. సర్వలోక పాపపరిహారార్థం యషువ మెస్సీయ మరణించింది మ్రానుగాని ✝ గుర్తుగల సిలువమీద కాదు. ఆదినుండి మ్రానుమీద వ్రేలాడదీసి చంపడం అనేది అమలులో ఉంది (ద్వితీ 21:22) కొంతమంది సాతానుచేత ప్రేరేపింపబడి పరిశుద్ధ గ్రంథంలోని సత్యాలను తీసివేసి వాటిస్థానంలో అసత్యాలను ఉంచారు. అసత్యాలలో ఒకటి యషువ మెస్సీయ సిలువమీద మరణించాడన్న విషయం. దీనికి లేఖనాధారంగా **నన్ను వెంబడించువాడు మ్రాను మోయుచూ నన్ను వెంబడించాలి** అని వ్రాయబడిన వాక్యాన్ని చూపిస్తారు. దానర్థం భౌతికంగా మ్రానునొకదానిని మోసికొంటూ వెళ్ళడం కాదు. అలాగైతే ఒక మైలు కూడా వెంబడించలేరు. మన పాపముల నిమిత్తం మెస్సీయ శ్రమలు అనుభవించి మ్రాను మీద మరణించాడు. అదే విధంగా ఆయన చేత ఏర్పరచబడిన అపోస్తలులు సమస్తమును విడిచిపెట్టి ఆయనను వెంబడించారు. యషువయే మెస్సీయ అని ప్రకటించారు. సువార్త నిమిత్తం ఎన్నో దెబ్బలు తిన్నారు. చెఱసాలలో పెట్టబడ్డారు, చివరకు హతసాక్షులు అయ్యారు. అదే విధంగా ఈ రోజులలో కూడా ఎవరైనా మెస్సీయకు సేవ చేయాలంటే అటువంటి శ్రమలన్నీ అనుభవించడానికి సిద్ధంగా ఉండాలన్నదే ఆ వాక్య సారాంశం. అంతేగాని వెండి, బంగారాలతో సిలువ చేసుకొని మెడలో వ్రేలాడదీసుకున్నంత మాత్రాన ఆయనను వెంబడించినట్టు కాదు. సహోదరులారా! సిలువ ఒక కల్పితం. దానికి ఎటువంటి ప్రాధాన్యత లేదు. మెస్సీయ మరణించినతర్వాత ఆయన శిష్యులు గాని, విశ్వాసులు గాని ఈ సిలువను ధరించలేదు. 'సిలువ' అనే వస్తువే వారికి తెలియదు. నేడు మాత్రం ఈ సిలువ అనే దానికి విపరీత ప్రాముఖ్యం ఇస్తున్నారు. సమాధులమీద, చర్చిలమీద, నివాసగృహాలలో, వాహనాలమీద, వివిధ వస్తువులమీద ఎక్కడ చూసినా సిలువలే సిలువలు. సిలువలో ఎటువంటి మహిమ లేదు. దాని వల్ల మనిషికి మేలు ఏమీ జరుగదు. అదొక నిర్జీవమైన వస్తువు మాత్రమే. తాము రక్షింపబడిన వారమని నిత్యజీవానికి వారసులమని పగటికలలు కంటున్న క్రైస్తవులు అందరికంటె ఎక్కువ శిక్ష పొందడానికి సిద్ధంగా ఉన్నారు. వాక్యం తెలియని అన్యులకంటె వాక్యం తెలిసిన వీరు చేసే పాపం ఎంతో ఘోరమైనది. వీరి కోసమే పాతాళం అపరిమితంగా నోరు తెరచుకొని చూస్తున్నది.

కాబట్టి సహోదరులారా! చేతులతో చేయబడినవి దేవతలు కావని తెలుసుకొనుడి. మనము చేసుకొన్న వాటిని కాక మనలను చేసిన ఎలోహీం అయిన యావెను మాత్రమే పూజించండి. **కాబట్టి నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారిపొండి** (1కొరింథీ 10:14) అని అపోస్తలుడైన సౌలు హెచ్చరించుచున్నాడు. లోకంలో చాలామంది అభిప్రాయము ఏమిటంటే తాము ఎవరిని ఆరాధించినా, ఎవరికి బలులు అర్పించినా, ఎవరిని ప్రార్థించినా, ఎవరిని పూజించినా అవన్నీ సృష్టికర్తకే చెందుతాయి అని భ్రమపడుతున్నారు. అవి ఎలోహీంనకు చెందవు దయ్యములకే అని అపోస్తలుడైన సౌలు తెలియజేస్తున్నాడు. **అన్యజనులు అర్పించు బలులు ఎలోహీంనకు కాదు దయ్యములకే అర్పించుచున్నారని సౌలు తెలియజేస్తున్నాడు** (1కొరింథీ 10:20). చాలామంది ఎలోహీం అయిన యావె యూదులకు మాత్రమే లేదా క్రైస్తవులకు మాత్రమే ఎలోహీం అని భావిస్తున్నారు. అది తప్పు. ఆయన యూదులకు లేదా క్రైస్తవులకు మాత్రమే ఎలోహీం కాదు. ఆయన సర్వలోకానికి ఎలోహీమైయున్నాడు. భూమిని, భూమిపై ఉన్న ప్రజలందరిని ఆయనే సృష్టించాడు. అందుకనే **ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త ప్రజలారా నాయొద్దకు రండి! నేను మీకు విశ్రాంతి కలుగజేస్తానని** పిలుచుచున్నాడు. **భూదిగంతముల నివాసులారా! నావైపు చూచి రక్షణ పొందండి ఎలోహీంను నేనే మరి ఏ ఎలోహీంయు లేడు** (యెషయా 45:22)అని ప్రవక్తయైన యెషయా ద్వారా సెలవిస్తున్నాడు. కాని ప్రజలు ఆయన పిలుపును వినకుండా విగ్రహాలను పూజించుచు పాపము చేయుచున్నారు. ప్రజల పాపంతో భూమి నిండిపోయింది. ఆ పాప ఫలితంగా భూనివాసులు అనేకమైన బాధలు అనుభవిస్తున్నారు. ఎప్పటికప్పుడు కొత్తకొత్తరోగాలు పట్టి పీడిస్తున్నాయి. కరవుకాటకాలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తాగేందుకు నీరులేక, తినేందుకు తిండిలేక, పంటలు పండేందుకు వర్షాలులేక ప్రజలు బాధపడుచున్నారు. వర్షాలు కురవాలని విగ్రహాలకు మరింతగా పూజలు చేస్తున్నారు. గాడిదలకు పెళ్ళిళ్ళు చేయడం, కప్పలను ఊరేగించడం వంటి కార్యాలు చేస్తున్నారు. ఆ విధంగా చేసి నిజమైన ఎలోహీంనకు మరింతగా రోషం పుట్టిస్తున్నారు. వర్షాలు కురవాలన్నా, కురవకుండా ఉండాలన్నా ఎలోహీం అయిన యావె ఆజ్ఞప్రకారమే జరుగుతుంది. (యోబు 37:6, 38:25-36) మనం గాని ఆయనను పూజిస్తే ఆయన ఆజ్ఞలను కట్టడలను పాటిస్తే వాటి కాలమందు వర్షాలు కురిపిస్తానని ఎలోహీం వాగ్దానం చేయుచున్నాడు.(ద్వితీ 28:12) కాబట్టి వర్షాలకోసం వాటివీటికి మ్రొక్కడం పూజలు చేయడం మాని ఎలోహీం అయిన యావెను సేవించండి. మానవులు తనను త్రోసివేసి ఇతర దేవతలను పూజిస్తున్నా ఎలోహీం ఎంతో దీర్ఘశాంతం వహించి తను సృజించిన తన పిల్లలను బాధపెట్టలేక అప్పుడప్పుడువర్షాలు కురిపిస్తున్నాడు. ఆ సంగతి గ్రహించి మనం మారు మనస్సు పొంది నిజమైన సృష్టికర్తయగు యావెను సేవిద్దాం. అప్పుడు మాత్రమే అంతటా అందరూ సుఖంగా ఉంటారు.

మానవులు ఎలోహీంను ఆరాధించే పద్ధతి ఒకటుంది. ఆ క్రమాన్ని యావె శరీరధారిగా ఈ లోకానికి వచ్చి యషువ అను నామమున ఈ లోకంలో జీవించినప్పుడు అన్యురాలైన సమరయ గ్రామమునకు చెందిన ఒక స్త్రీకి తాను స్వయంగా ఉపదేశించాడు. **ఎలోహీం ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను** (యోహాను 4:29) కాబట్టి మానవులు - సృష్టికర్త ఒక్కడేనని ఆయనే సర్వాధికారియైన యావె అని తమ ఆత్మతో గ్రహించాలి. ఆయనయందే విశ్వాసముంచాలి. విశ్వాసం ఆత్మ సంబంధమైన కార్యం. సత్యమంటే వాక్యము అని లేఖనం తెలియజేస్తుంది. (యోహాను 17:17) ఆ వాక్యంలో మానవులు తప్పని సరిగా చేయవలసిన పనులు, తప్పనిసరిగా చేయకూడని పనులు ఉన్నాయి. వాటి ప్రకారము చేసినట్లయితే ఎలోహీంను పూజించినట్లే. ఎలోహీం తన్ను ప్రేమించి తన ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరముల వరకు కరుణించువాడై యున్నాడు.

ప్రియ సహోదరీ సహోదరులారా! మన పితరులైన అబ్రహాము, ఇస్సాకు యాకోబు, యోబు, సమూయేలు దావీదు, దానియేలు, మొదలైన భక్తులందరూ ఎలోహీం అయిన యావెను చూడకపోయినా ఆయన ఉన్నాడని నమ్మారు. ఆయనను ఏదోరూపంలో చేసుకొని పూజించలేదు. కాని అదృశ్యుడైన ఎలోహీం యందు భయభక్తులు కలిగి జీవించారు. ఆయన ఆజ్ఞాపించిన విధంగా ఈలోకంలో జీవించారు. నీతిమంతులుగా పిలువబడ్డారు. చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయారు. మనం కూడా అదే విధంగా జీవిస్తే ఆ భక్తులతో పాటు నిత్యరాజ్యానికి వారసులమయ్యే భాగ్యం లభిస్తుంది. ఎంతోమంది క్రైస్తవులకూ, క్రైస్తవేతరులకూ విగ్రహారాధన తప్పని బోధించినా వారు మారడంలేదు. పైగా లోకం అంతా ఇలాగే చేస్తున్నది, కాబట్టి మేము ఇలాగే చేస్తాం అంటున్నారు. తిండి, బట్ట, దుస్తులు మొదలైన విషయాలలో మాత్రం తమ సొంత ఇష్టాలు నెరవేర్చుకుంటున్నారు. వాక్యం విషయానికి వచ్చేసరికి మాత్రం లోకం ఎలాచేస్తే అలాగే చేస్తాం అంటున్నారు. కాని భక్తులుమాత్రం వాక్యం ఎలా సెలవిస్తే అలా నడచుకొన్నారు. ఎవరు ఏ దేవతను సేవించినా తాను, తన కుటుంబం మాత్రం యావెను సేవిస్తానన్న యెహోషువ ను చూడండి. తమను యావె రక్షించినా, రక్షించకపోయినా "రాజా! నీవు నిలబెట్టిన యీ ప్రతిమకు మ్రొక్కేది లేదని" చక్రవర్తియైన నెబుకద్నెజరుకు తేల్చి చెప్పిన యూదా బాలురైన హనన్యా మిషాయేలు అజర్యాలను చూడండి. ఇటువంటి భక్తులు నడిచిన బాటలో నడవాలిగాని లోకంవెంట కాదు.

**లోకము దాని దాని ఆశలు గతించిపోవును. మన ఎలోహీం అయిన యావె వాక్యం నిత్యము నిలచును.**

అని లేఖనం సెలవిచ్చుచున్నది.. అటువంటి నిత్యమైన వాక్య ప్రకారం జీవించండి.

సర్వాధికారియు సర్వసృష్టికర్తయు మరియు అద్వితీయుడునగు యావెకు యుగయుగములు మహిమ, ఘనతా ప్రభావములు కలుగును గాక!!!!

# ఆది అపోస్తలులకు యేసుక్రీస్తు నామము తెలుసా?




| | | | | | |
|---|---|---|---|---|---|
| యషువ మెస్సీయ | ఈసోన్ క్రిస్టోస్ | ఈసస్ క్రైస్ట్ | జీసస్ క్రైస్ట్ | యేసు క్రీస్తు | ఈసా మసీ |
| హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ | హల్లెలూయ |
| ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ | ఆమెన్ |

ప్రియ సహోదర సహోదరీల్లారా! మనం చదివే తెలుగు బైబిలు **AD** 1712-1953 కాలములో వచ్చినది. "బైబిల్ సమాచారమ్" పుస్తకం 135-143 పేజీలలో గల తెలుగు బైబిలు చరిత్ర చదవండి. 17వ శతాబ్దం వరకూ "యేసుక్రీస్తు" అనే పేరు ఎవరికీ తెలియదు. తెలుగు బైబిలుకి ముందు మన ఇండియా దేశంలో బ్రిటీషర్స్ ఉన్నారు. వారి వద్ద ఇంగ్లీషు బైబిలు మాత్రమే ఉంది. వారు "జీసస్ క్రైస్ట్" అని పిలిచేవారు. **AD** 1611 లోని ఇంగ్లీష్ బైబిల్లో మీరు చూస్తే "ఈసస్ క్రైస్ట్" **(Iesus Christ)** అని మాత్రమే ఉంది. అందుకే సిలువపై పెట్టిన మాట **INRI** అని మనం చూస్తూ ఉన్నాము. వాస్తవానికి అది మూడు భాషల్లో వ్రాయబడిఉన్నట్లు లేఖనము మనకు ఋజువుచేస్తుంది. (యోహాను 19:20)

**హెబ్రీ :- యషువహ నజ్రీ మెలెక్‌హ యెహూదిమ్**

**గ్రీకు:- ఈసోన్ నజొరయోన్ హెూ బాసిలియన్ ఐయోడయన్**

**రోమా:- ఈసస్ నజరీనస్ రెక్స్ ఇడోరమ్ (INRI)**

**AD**1611 బైబిలుకి ముందు గ్రీకు బైబిలు ఉంది. అందులో **"ఈసోన్ క్రిస్టోస్"** అని వ్రాయబడి ఉంది. అంతకు ముందున్న అపోస్తలుల వ్రాతలలో **"యషువహ మెషియాక్"** అని ఉంది. గనుక ఆది అపోస్తలులు బోధించిన రక్షణ నామము **"యషువ మెస్సీయ"** ఆది అపోస్తలులంతా తోరాను/ధర్మశారస్త్రమును హెబ్రీలో మాత్రమే చదివెడివారు. మెస్సీయ కూడా హెబ్రీ భాషలోనే మాట్లాడినాడు. (అ॥కార్య 22:2, 26:14), హెబ్రీ భాష వారి మాతృభాష. గనుకనే వారు ఆయనను **"యషువ మెస్సీయ"** అని పిలిచెడివారు అది ఆయన ఖచ్చితమైన, స్వచ్ఛమైన నామము. **అధ్యయన బైబిలు 1400 పేజీలోని 1:21 ఫుట్‌నోట్‌లో చూడండి.**

మెస్సీయ మరణానంతరము అపోస్తలులు తోరాలోని యషువను బోధిస్తూ అన్యజనులకు ముందుగా వ్రాసిన పత్రిక ఏమంటే, అన్యజనులకు సున్నతి అవసరం లేదనే పత్రిక (అ॥కార్య 15:19,20, 23-31) తరువాత **AD** 40-100 వరకూ తోరాలోని 325 ప్రవచనములకు పైగా తీసుకొని క్రొత్తగా నిబంధన పుస్తకములు వ్రాసారు. అవి గ్రీకులోనికి, ఇంగ్లీషు, మొ॥గు ఇతర భాషలలోనికి తర్జుమా చేయబడుచూ, భాష భాషకు పేరును మార్చివేస్తూ సాతాను ఆయన నిజమైన నామమును మనకు మరుగుచేసియున్నాడు. హల్లెలూయ, ఆమెన్ మొ॥గు కొన్ని పదములు మాత్రం అన్ని భాషలలోను అలాగే ఉంచారు. గనుక రక్షణ నామమైన **"యషువ మెస్సీయ"** నామము మరుగున పడిపోయింది. మొదటి శతాబ్దంలో యషువ మెస్సీయ శిష్యుడైన తోమా ఇండియాకు వచ్చి **"యషువ మెస్సీయ"** నామమును ప్రకటించి, బాప్తీస్మములిచ్చినట్లు చరిత్ర ఋజువుపర్చుచున్నది.

ఆది అపోస్తలులంతా **"యషువ మెస్సీయ"** నామమును బోధించారు. ఆ నామములోనే బాప్తీస్మములిచ్చి, రక్షణ నామముగా ప్రకటించారు, ఆ నామము కొరకు పోరాడమన్నారు (అ॥కార్య 2:38, 4:12, యూదా 1:3) మనుష్యులు తప్పుగా తర్జుమా చేసి పెట్టిన నామములలో (ఈసోన్ క్రిస్టోస్, ఈసస్ క్రైస్ట్, జీసస్ క్రైస్ట్, యేసు క్రీస్తు, ఈసామసీ మొ॥నవి) రక్షణ లేదు, ఉండదు. ఆది అపోస్తలుల పునాదిపై మీరు లేకపోతే మీరు పరలోకం వెళ్ళరు. అని క్రైస్తవ మతశాఖలు **"యషువ మెస్సీయ నామమును"** బోధించుటలేదు. పైగా ఆ నామముపై తిరుగుబాటు చేయుచున్నారు.గనుక వారి మోసములోపడి పరలోకం పోగొట్టుకొనక నేడైనా కళ్ళుతెరచుకొని సత్యమును గ్రహించి సత్యసంబంధులుకండి.

## ఎడిటర్ నోట్

ప్రియ పాఠకులకు షలోం. పత్రికను ఉచితముగా పొందుచున్నవారు తప్పక సం॥ర చందా రూ.50/- పంపి పత్రికను పొందవలెను. ఈ పరిచర్య ద్వారా బాప్తీస్మము పొంది సత్యములో నడచుచున్న సహోదరులు తప్పక పత్రిక పరిచర్యకై సహకరించవలెను. దూరముగా ఉన్న సహోదరులు తమ కానుకలను ఆన్‌లైన్ ద్వారా పంపించవచ్చును.

Isaac E. Kusuma
Online A/C No. 10664134898
Bank Code 0885
SBI, Narsapur, W.G.Dt

Isaac E. Kusuma
Online A/C No. ABG 0361-10025001028
Bank Code 0361
Andhra Bank, MKPM.

Printed, Published and Owned by Isaac. E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram -533 253. E.G. Dt. and Publsihed at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved